సాక్షి
విజయనగరం
సోమవారం । 27 । జనవరి । 2025



ఉత్తమ సబ్‌స్టేషన్ గర్భాం

వినియోగదారులకు విద్యుత్ సరఫరా సేవలు అందించడంలో గర్భాం విద్యుత్ సబ్‌స్టేషన్ ఉత్తమ సబ్‌స్టేషన్‌గా ఎంపికైంది.

- 8లో



ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసలు

పోలీస్ పరేడ్‌గ్రౌండ్‌లో ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

- 8లో

సమష్టి కృషితోనే జిల్లా అభివృద్ధి

- 2047 నాటికి స్వర్ణ విజయనగరాన్ని సాధిద్దాం
- ప్రజాస్వామిక దేశంగా నిలపడంలో రాజ్యాంగానిది కీలక పాత్ర
- కలెక్టర్ బీఆర్ అంబేడ్కర్
- పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గణతంత్ర దినోత్సవం



ప్రగతి నివేదికను చదువుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్





జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న జిల్లా కలెక్టర్ అంబేడ్కర్, చిత్రంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎస్పీ వకుల్ జిందల్... పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్



బాలభవన్ విద్యార్థుల నృత్య రూపకం

విజయనగరం ఫోర్ట్:

ఎందరో మహానుభావుల దశాబ్దాల పోరాట ఫలితంగా సాధించిన స్వాతంత్ర్య భారతదేశంలో మరెందరో మహానుభావులు మేధాశక్తితో ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగాన్ని మనకు అందించారని కలెక్టర్ బీఆర్ అంబేడ్కర్ అన్నారు. వారి ఆశయ సాధనకు మనమంత సమష్టిగా జిల్లా అభివృద్ధికి పాటుపడదామని పేర్కొన్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గణతంత్ర దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ నాయకులను స్మరించుకోవడం మన కర్తవ్యంగా భావించాలని అన్నారు. దేశంలో రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిందన్నారు. ఈ సందర్భంగా రాజ్యాంగ ప్రదాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, ఇతర మహనీయులను స్మరించుకోవాలన్నారు. దేశాన్ని ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగా నిలపడంలో రాజ్యాంగం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. గణతంత్ర రాజ్యంగా మన దేశం అనేక రంగాల్లో గణనీయ పురోగతిని సాధించిందన్నారు. మహనీయుల ఆశయాల స్ఫూర్తిగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు. పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకు సంక్షేమ కార్యక్రమాలను చేపడుతునే అభివృద్ధిని కూడా వేగవంతం చేసేందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వం చేపడుతుందన్నారు. విజయనగరం జిల్లా ఏర్పడి 45 సంవత్సరాలు పూర్తయిందని, ఎంతో ఘనమైన చారిత్రక, సాంస్కృతిక వారసత్వ సంపద గల మన జిల్లా ఈ నాలుగున్నర దశాబ్దాల కాలంలో విద్య, వైద్య, వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో చెప్పుకోదగ్గ ప్రగతి సాధించిందన్నారు. 2047 నాటికి స్వర్ణ విజయనగరం సాధించేందుకు కృషి చేయాలన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన జిల్లాగా రూపొందించేందుకు, జిల్లా తలసరి ఆదాయం పెంపొందించి ప్రజల జీవన ప్రమాణాలను మరింత మెరుగుపరిచే దిశగా విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించినట్లు చెప్పారు. వ్యవసాయ అనుబంధ రంగాలు, పారిశ్రామిక, సేవా రంగాల్లో ప్రతీ ఏటా 15 శాతం పైగా అధిక వృద్ధి రేటు సాధించడమే లక్ష్యమన్నారు. జిల్లాలో ప్రస్తుతం 1.46 లక్షలుగా ఉన్న తలసరి ఆదాయాన్ని ఐదేళ్లలో రెట్టింపు స్థాయి రూ.3.23 లక్షలకు తీసుకు వెళ్లాలన్నది లక్ష్యమన్నారు.



జ్యోతిరావుపూలే పాఠశాల చిన్నారుల నృత్య ప్రదర్శన

- జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో 90,058 హెక్టార్లలో వరి సాగు లక్ష్యం కాగా 97,397 హెక్టార్లలో సాగైందన్నారు. ప్రస్తుతం రూ.1689 కోట్ల వద్ద ఉన్న వ్యవసాయ స్థూల ఉత్పాదకతను రాబోయే ఐదేళ్లలో రూ.2,453 కోట్లకు పెంచడానికి ప్రణాళికను తయారు చేశామన్నారు. జిల్లాలో 45 వేల ఎకరాల విస్తీర్ణంలో 45 వేల మంది రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని చేస్తూ సురక్షితమైన ఆరోగ్యకరమైన పంటలను ఉత్పత్తి చేస్తున్నారని తెలిపారు.
- 2024 – 25 సంవత్సరంలో ఉద్యాన రైతులకు రూ.10 కోట్లతో వివిధ పథకాలు అమలు చేస్తున్నామన్నారు.
- పశువుల పరిరక్షణ కోసం జిల్లాలో 1987 గోకులాలు మంజూరయ్యాయని తెలిపారు. ఇప్పటి వరకు 407 పూర్తి చేయగా వీటి కోసం రూ.25 కోట్లు ఖర్చు చేసామని తెలిపారు.
- సర్దార్ గౌతు లచ్చన్న తోటపల్లి బ్యారేజ్ ద్వారా ఈ ఏడాది జిల్లాలో 35,791 ఎకరాలకు సాగు నీరు అందించడం జరుగుతుందని చెప్పారు.



అలరించిన జెడ్పీ హైస్కూల్ చిన్నారుల థింసా నృత్యం

- జల జీవన్ మిషన్ కింద రూ.902 కోట్లతో 2411 పనులు పూర్తి చేసినట్టు చెప్పారు.
- 2024–25 సంవత్సరంలో ఇప్పటివరకు 21 జాబ్ మేళాలను నిర్వహించి 2313 మందికి ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 9 స్కిల్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో 9 స్కిల్ హబ్ కేంద్రాలను, విజయనగరం, పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక స్కిల్ కాలేజీను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.
- రూ.4592 కోట్ల అంచనా వ్యయంతో భోగాపురం విమానాశ్రయం మొదటి దశ పనులు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. 36 నెలల్లో తొలి విడత పూర్తి చేయడానికి కృషి చేస్తున్నామన్నారు.
- రోడ్లు భవనాల శాఖ ద్వారా గుంతలు లేని రోడ్ల నిర్మాణంలో భాగంగా మొదటి విడతలో 68 రోడ్లకుగాను 296 కిలోమీటర్ల రహదార్ల మరమ్మతుల కోసం రూ.10.54 కోట్లు మంజూరు కాగా ఇప్పటికే 67 పనులు పూర్తయ్యాయన్నారు.
- పల్లె పండగ ద్వారా రూ.240 కోట్లతో 3067 పనులను చేపట్టడం జరిగిందన్నారు.
- ఉపాధి హామీ పథకం ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.2.19 కోట్ల పనిదినాలను కల్పించడం లక్ష్యం కాగా రూ. 1.45 కోట్ల పనిదినాలను కల్పించడం జరిగిందన్నారు.
- ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం ద్వారా జిల్లాలో 2,75,379 మందికి ప్రతి నెల రూ.115.63 కోట్లు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు.

కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అదితిగజపతిరాజు, జేసీ సేతుమాధవన్, డీఆర్ఓ శ్రీనివాసమూర్తి, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



భద్రతపై అగ్నిమాపక సిబ్బంది ప్రదర్శన

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శనలు

విజయనగరం టౌన్: 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన శకట ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పోలీస్ జాగిలాల ప్రదర్శన ఆద్యంతం ఆహుతుల కరతాళ ధ్వనులందుకున్నాయి. అతిథులకు పోలీస్ జాగిలాలు గౌరవ వందనం చేశాయి. ప్రభుత్వ శాఖలు తమ ప్రగతిని చాటిచెబుతూ ప్రదర్శించిన శకటాలు ఆకట్టుకున్నాయి.

ఆద్యంతం ఆహ్లాదం

స్థానిక కంటోన్మెంట్ మున్సిపల్ హైస్కూల్, బీపీఎం స్కూల్‌కి చెందిన సుమారు 300 మంది విద్యార్థులు నిర్వహించిన మాస్ డ్రిల్ కట్టిపడేసింది. కొండవెలగాడ జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు భరతఖండమే నా దేశం అంటూ చేసిన నృత్యప్రదర్శన ఆహుతుల కరతాళ ధ్వనులందుకుంది. విజయనగరం కేజీబీవీ విద్యార్థులు చేసిన నమో నమో ఖేదార్నాద్ బోలోనాథ శంకర్ అంటూ చేసిన ప్రదర్శన భక్తిపారవశ్యంలో ముంచెత్తింది. నెల్లిమర్ల ఎంజేపీఏపీబీసీడబ్ల్యూఆర్ స్కూల్ విద్యార్థులు జగతి సిగలో జాబిలమ్మకు వందనమంటూ చేసిన ప్రదర్శన రక్తికట్టించింది. చీపురుపల్లి, రాజాం బాలభవన్ విద్యార్థులు వందేమాతరం ఆలపించి చేసిన ప్రదర్శన దేశభక్తిని ప్రతిబింబించారు. చీపురుపల్లి, కొత్తవలస, నెల్లిమర్ల డాక్టర్ అంబేడ్కర్ బాలయోగి గురుకులం విద్యార్థులు నృత్యప్రదర్శన, కొత్తవలస జెడ్పీ స్కూల్ విద్యార్థుల థింసా నృత్యం ఆకట్టుకున్నాయి.

ప్రగతిని ప్రతిబింబించిన శకట ప్రదర్శనలు

ప్రగతిని ప్రతిబింబిస్తూ వివిధ శకటాలు చూపరులను ఆకర్షించాయి. శకటాల్లో విద్యాశాఖ, ఐసీడీఎస్, వైద్యఆరోగ్య శాఖలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన శకటానికి మొదటి బహుమతి లభించింది. ఏపీఈపీడీసీఎల్ శకటానికి ద్వితీయ బహుమతి, ఉద్యానశాఖ శకటానికి తృతీయ బహుమతి లభించాయి.

ఆకట్టుకున్న స్టాల్స్

పరేడ్ గ్రౌండ్‌లో వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖ, వైద్యఆరోగ్య శాఖ, సెంచూరియన్ విశ్వవిద్యాలయం, ఉపాధి, శిక్షణ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ, సర్వే శాఖ, గిరిజన సహకార సంస్థ, మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ, మత్స్యశాఖలు స్టాల్స్ ఏర్పాటు చేసాయి.

జెడ్పీ కార్యాలయంలో...



జెడ్పీ కార్యాలయంలో జెండా వందనంలో పాల్గొన్న సీఈఓ సత్యనారాయణ, చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు తదితరులు

విజయనగరం రూరల్: సాంకేతిక యుగంలో సమర్థత, నైపుణ్యాలు పెంచుకుంటూ ప్రగతి పూర్వక అభ్యుదయంలో ప్రయాణం చేస్తున్న భారతీయులందరికి జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆదివారం జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా జెడ్పీ సీఈఓ బి.వి. సత్యనారాయణ జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో పలువురు కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



డాగ్ స్క్వాడ్ విన్యాసం



విద్యాశాఖ శకటం



స్త్రీ, శిశు సంక్షేమ శాఖ శకటం



ఉద్యాన శాఖ శకటం



విద్యుత్ శాఖ శకటం

క్రీడా మైదానానికి శంకుస్థాపన



క్రీడా మైదానానికి శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్

పూసపాటిరేగ : మండలంలోని కొవ్వాడ గ్రామంలో క్రీడా మైదానం నిర్మాణానికి సర్పంచ్ కోట్ల రాము నాయుడు ఆదివారం శంకుస్థాపన చేసారు. తమ సొంత నిధులు రూ.25 లక్షలతో మైదానానికి వివిధ రకాలు పనుల నిమిత్తం ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. 20 అడుగుల లోతులో వున్న గోతులను కప్పి మైదానం పనులు చేస్తున్నట్లు తెలిపారు. లోతును పూడ్చడానికి సుమారు 3 వేలు లోడులు మట్టితో నింపడానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలియజేసారు. కొవ్వాడ గ్రామంలో క్రీడా మైదానం నిర్మాణం గ్రామస్తులు కలని అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దేబార్కి అప్పారావు, ఉప సర్పంచ్ బండి నర్సయ్యతో వార్డు సభ్యులు, కల్యాణపు హరిబాబు గ్రామస్తులు పాల్గొన్నారు.

అమ్మ తొలేళ్ల సంబరానికి సర్వం సిద్ధం

- నేడు తొలేళ్ల ఉత్సవం
- ఘనంగా కారుగేద వాలకం
- పశువులేర్లుతో గ్రామానికి చేరుకున్న సిరిమాను కర్ర

మక్కువ: ఉత్తరాంధ్రుల ఇలవేల్పు, గిరిజనుల ముద్దుబిడ్డ శంబర పోలమాంబ అమ్మవారి తొలేళ్ల ఉత్సవం సోమవారం జరగనుంది. జాతరకు ఇతర జిల్లాలతో పాటు ఒడిశా, ఛత్తీస్‌ఘడ్, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు రానున్నారు. జాతరకొచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, ఎస్పీ మాధవరెడ్డి, అడిషనల్ ఎస్పీ దిలీప్ కిరణ్, సబ్‌కలెక్టర్ అశుతోష్‌శ్రీవాస్తవ్, ఈఓ వి.వి. సూర్యనారాయణ, ఉత్సవ కమిటీ సభ్యులు పర్యవేక్షణలో జాతర ఏర్పాట్లు చేశారు.

ఘనంగా కారుగేద వాలకం

శంబరలో ఆదివారం రాత్రి గ్రామస్తులు ఘనంగా కారుగేద వాలకం నిర్వహించారు. గ్రామానికి చెందిన చెల్లూరి రాములు ఉదయం నుంచి ఉపవాసం ఆచరించి, వరిగడ్డితో శరీరమంతా కప్పుకొని, యాదవవీధికి చేరుకున్న అమ్మవారి ఘటాలకు నమస్కరించారు. స్త్రీ వేషధారణలో ఓ వ్యక్తి వచ్చి రాములును అమ్మవారి ఘటాల నుంచి తీసుకువెళ్లడం ఆనవాయితీ.



చదురుగుడిలో పోలమాంబ అమ్మవారు

700 మందితో పోలీస్ బందోబస్తు

జాతరలో 700మంది పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నారు. 41సీసీ కెమెరాలు, డ్రోన్లతో పోలీస్ ఉన్నతాధికారులు కంట్రోల్‌రూమ్ నుంచి జాతర పర్యవేక్షించనున్నారు. జాతరలో ఎస్పీ మాధవరెడ్డి, అడిషనల్ ఎస్పీ దిలీప్‌కిరణ్, ఏఎస్పీ, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, ఏఎస్ఐలు, పీసీలు, రోప్ పార్టీ, సీఆర్‌పీఎఫ్ బలగాలు, హోంగార్డులు బందోబస్తు నిర్వహించనున్నారు. జాతరకొచ్చే భక్తుల అమ్మవారిని దర్శించుకునేందుకు వీలుగా రోడ్డుమ్యాప్‌ను ఏర్పాటు చేశారు.

130 ప్రత్యేక బస్సులు

విజయనగరం టౌన్: శంబర పోలమాంబ జాతరకు 130 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ప్రజారవాణాధికారి సీహెచ్. అప్పలనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయనగరం, శ్రీకాకుళం, ఎస్.కోట, సాలూరు, పార్వతీపురం డిపోల నుంచి ఈ నెల 27, 28, 29 తేదీల్లో ప్రత్యేక బస్సులు నడుపుతామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని భక్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రసవాల సంఖ్యను పెంచండి

గంట్యాడ: ప్రసవాల సంఖ్యను పెంచాలని డీఎంహెచ్ఓ డాక్టర్ డీఎంహెచ్ఓ జీవనరాణి అన్నారు. పెదమజ్జిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆదివారం ఆమె ఆకస్మికంగా సందర్శించారు. పీహెచ్‌సీ సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. డెలవరీ క్యాలెండర్‌ను పరిశీలించారు. పీహెచ్‌సీలో సురక్షిత ప్రసవాలను చేస్తామనే నమ్మకాన్ని గర్భిణుల్లో కల్పించాలని వైద్యులు, సిబ్బందికి సూచించారు. 24 గంటల పాటు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. కుష్టువ్యాధి సర్వే గురించి వాకబు చేసారు. హెల్త్ ఎడ్యుకేటర్ చంద్రశేఖరరాజు తదితరులు పాల్గొన్నారు.

ఫోర్ లైన్స్ రహదారి ఏర్పాటుకు చర్యలు

రామభద్రపురం: శ్రీకాకుళం జిల్లా చిలకపాలెం నుంచి వయా రాజాం, బాడంగి, రామభద్రపురం, పార్వతీపురం మీదుగా రాయఘడ వరకు ఫోర్ లైన్స్ రహదారిగా విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. మండల కేంద్రంలోని బైపాస్ రోడ్డు నుంచి రాజాం వైపు రహదారిని ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లిమర్ల నుంచి రామతీర్థం మీదుగా రణస్థలం వరకు విస్తరణ చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రవాణా సౌకర్యం కల్పనే లక్ష్యంగా రహదారులు విస్తరణ చేయనుందని తెలిపారు. రహదారులు విస్తరణకు చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి నితిన్ ఘట్కారీకి విన్నవించగా ప్రతిపాదనలు తయారు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఫీజుబిలిటీ కూడా ఇచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలలో కొన్నింటిని అమలు చేస్తోందని, మిగిలిన పథకాల అమలుపై దృష్టి సారిస్తుందన్నారు. ఆయన వెంట ఆ పార్టీ నాయకులు ఉన్నారు.



గాంధీ బొమ్మ వద్ద రహదారిని పరిశీలిస్తున్న ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసలు



జిల్లా సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్



జిల్లా పౌరసరఫరాల అధికారి కె.మధుసూదన రావు | ఏపీఈపీ డీసీఎల్ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎం.లక్ష్మణరావు | పశుసంవర్ధకశాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వై.వి.రమణ | జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ వి.టి.రామారావు | విజయనగరం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.సుధారాణి | బొబ్బిలి: డి.ప్రమీల గాంధీ | చీపురుపల్లి భూసేకరణ యూనిట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎల్.జోసెఫ్ | చీపురుపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి జి.వి.సత్యవాణి | బొబ్బిలి రెవెన్యూ డివిజనల్ అధికారి జె.వి.ఎస్.ఎస్. రామ్మోహనరావు | విజయనగరం రెవెన్యూ డివిజనల్ అధికారి డి.కీర్తి | జిల్లా ఏఎస్పీ పి. సౌమ్యలత | జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాస మూర్తి



పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ కె.మీనాకుమారి | జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎ.కల్యాణ్ చక్రవర్తి | జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి డి.రమేష్ | జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎస్. వెంకటేశ్వరరావు | జిల్లా న్యాయ సేవాసదన్ పారా లీగల్ వలంటీర్ జి.తిరుపతిరావు | జిల్లా అగ్నిమాపక సేవల అధికారి బి.వి.ఎస్. రామ్‌ప్రకాష్ | ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ కె.రజిత | జిల్లా ఉపాధి కల్పనాధికారి డి.అరుణ | జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి డాక్టర్ జి.వి.రాజ్యలక్ష్మి | జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ ఎస్.అప్పలనాయుడు | జిల్లా ఉద్యానవన శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎ.వి.ఎస్.వి.జమదగ్ని | జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ వి.వి.ఆర్.మూర్తి | జిల్లా మార్కెటింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి.రవికిరణ్ | జిల్లా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పి.నల్లనయ్య | బొబ్బిలి పురపాలక సంఘం కమిషనర్ ఎల్.రామలక్ష్మి



జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి బి.వి.సత్యనారాయణ | జిల్లా ఉప రవాణా కమిషనర్ డి.మణికుమార్ | జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమం, సాధికారత అధికారి బి.రామానందం | జిల్లా నైపుణ్యాల అభివృద్ధి అధికారి జి.ప్రశాంత్‌కుమార్ | జిల్లా గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్యం పర్యవేక్షక ఇంజనీర్ బి.ఉమాశంకర్ | జిల్లా రహదారులు, భవనాల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ కె.కాంతిమతి | జిల్లా ప్రజాఆరోగ్య సాంకేతిక శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.జ్యోతి | జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి జాయింట్ డైరెక్టర్ పి.బాలాజీ | జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం పర్యవేక్షక ఇంజనీర్ ఎం.శ్రీనివాస్ | జిల్లా అదనపు ఇన్ఫర్మేటిక్స్ అధికారి జాయింట్ డైరెక్టర్ ఎ.బాల సుబ్రహ్మణ్యం | జిల్లా మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్.ఎస్.జాన్ | రాజాం పురపాలక సంఘం కమిషనర్ జాగారపు రామ అప్పలనాయుడు

● పత్రాలు అందజేసిన కలెక్టర్ బీఆర్ అంబేడ్కర్

విజయనగరం ఫోర్ట్: పోలీస్ పరేడ్‌గ్రౌండ్‌లో ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు కలెక్టర్ బీఆర్.అంబేడ్కర్ ప్రశంసాపత్రాలు అందజేశారు.

ప్రశంసాపత్రాలు అందుకున్న ఉత్తమ ఉద్యోగులు:

సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి, ఏఎస్పీ పి.సౌమ్యలత, విజయనగరం రెవెన్యూ డివిజనల్ అధికారి డి.కీర్తి, బొబ్బిలి రెవెన్యూ డివిజనల్ అధికారి . జేవీఎస్.ఎస్ రామమోహనరావు, చీపురుపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి జి.వి.సత్యవాణి, చీపురుపల్లి భూసేకరణ యూనిట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎల్.జోసెఫ్, బొబ్బిలి డి.ప్రమీల గాంధీ, విజయనగరం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.సుధారాణి, జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ వి.టి.రామారావు, పశుసంవర్ధకశాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వై.వి.రమణ, ఏపీఈపీ డీసీఎల్ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎం.లక్ష్మణరావు, జిల్లా పౌరసరఫరాల అధికారి కె.మధుసూదనరావు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ కె.మీనాకుమారి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎ.కల్యాణ్ చక్రవర్తి, జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి డి.రమేష్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎస్.వెంకటేశ్వరరావు, జిల్లా న్యాయసేవాసదన్ పారా లీగల్ వలంటీర్ జి.తిరుపతిరావు, జిల్లా అగ్నిమాపక సేవల అధికారి బి.వి.ఎస్.రామ్‌ప్రకాష్, ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ కె.రజిత, జిల్లా ఉపాధి కల్పనాధికారి డి.అరుణ, జిల్లా ఆస్పత్రుల సమన్వయాధికారి డాక్టర్ జి.వి.రాజ్యలక్ష్మి, జిల్లా ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి. ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ ఎస్.అప్పలనాయుడు, జిల్లా ఉద్యానవన శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎ.వి.ఎస్.వి.జమదగ్ని, జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ వి.వి.ఆర్.మూర్తి, జిల్లా మార్కెటింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి.రవికిరణ్, జిల్లా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పి.నల్లనయ్య, బొబ్బిలి పురపాలక సంఘం కమిషనర్ ఎల్.రామలక్ష్మి, రాజాం పురపాలక సంఘం కమిషనర్ జాగారపు రామ అప్పలనాయుడు, జిల్లా మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్.ఎస్.జాన్, జిల్లా జిల్లా అదనపు ఇన్ఫర్మేటిక్స్ అధికారి జాయింట్ డైరెక్టర్ ఎ.బాల సుబ్రహ్మణ్యం, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం పర్యవేక్షక ఇంజనీర్ ఎం.శ్రీనివాస్, జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి జాయింట్ డైరెక్టర్ పి.బాలాజీ, జిల్లా రహదారులు, భవనాల శాఖ: పర్యవేక్షక ఇంజనీర్ కె.కాంతిమతి, జిల్లా గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్యం పర్యవేక్షక ఇంజనీర్ బి.ఉమాశంకర్, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి జి.ప్రశాంత్‌కుమార్, జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ, సాధికారత అధికారి బి.రామానందం, జిల్లా ఉప రవాణా కమిషనర్ డి.మణికుమార్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి బి.వి.సత్యనారాయణ.

వ్యవసాయశాఖ:
ఎం.ఆనందరావు, ఎం.పూర్ణిమ, బి.శ్యామ్‌కుమార్, పి.భారతి, టి.హేమ మహేశ్వరరావు, ఎం.అప్పలనాయుడు, వి.రోజారాణి, జి.నూకంనాయుడు, వి.దేముడు, కె.శ్రీనివాసరావు.

ప్రకృతి వ్యవసాయ విభాగం(ఏపీసీఎన్ఎఫ్): దెందేటి నీలిమ, ములగపాక రమేష్, గొర్లె సన్యాసినాయుడు, నంబారు భవాని, తుమ్మగానటి సుశీల

మార్కెటింగ్‌శాఖ: బి.తౌడమ్మ, ఆర్.సతీష్ కుమార్

పశుసంవర్ధక శాఖ: డాక్టర్ పి.వేణుమాధవ్, డాక్టర్ బొత్స జయప్రకాష్, డాక్టర్ జి.ఈశ్వర్ శ్రీనివాస్, డాక్టర్ వై.కమలకుమారి, పి.అప్పలరాజు, బి.కిశోర్, ఎం.రవిచంద్రకుమార్.

అవినీతి నిరోధక శాఖ: కె.వాసునారాయణ, ఎస్.రమేష్‌కుమార్, పి.గోవిందరావు, ఆర్.శ్రీనివాస్

తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, ఆపరేషన్ సర్కిల్: గున్న సురేష్‌బాబు, ఎ.కిరణ్‌కుమార్, జి.శంకరం, పి.జ్యోతి, బి.భారతి, వి.బంగారుబాబు, ఎన్.సన్యాసిరావు, ఎస్.నవీన్, బి.శంకరరావు, పి.స్వాతి, గేదెల భాస్కరరావు, పి.యుగంధరరావు, ఎం.వి.ఆర్.సింహాచలం, ఎస్.కృష్ణ.

విద్య,సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ: విద్య, సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ సైట్ ఇంజనీర్ కె.సోమశేఖర్

ప్రభుత్వ జీవిత బీమా కార్యాలయంలో: జిల్లా సీనియర్ గణికులు ఎస్.భువన శాంతి

ఏపీఎస్‌ఆర్టీసీ: పి.శ్రీనివాసరావు, సి.హెచ్.వెంకటరావు, ఎం.ప్రభాకరరావు

సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థల సొసైటీ: కొప్పర ఉషారాణి, పీవీఎల్ఎస్ కృష్ణ

జిల్లా ఆడిట్ అధికారి కార్యాలయం: ఎ.లోకేశ్వరరావు, వై.చంద్రశేఖర్, ఎస్.నీలాలోహిత్, లండా ధనలక్ష్మి

జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం లిమిటెడ్: ఆఫీస్ సబార్డినేట్ రాజేటి జీవరత్నం

జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ: ఆర్.రాజులమ్మ సీహెచ్.శరణ్మయి, జి.షర్మిల, జి.గౌరి

జిల్లా పౌరసంబంధాల శాఖ: ఎస్.వి.వి.ఎస్.మూర్తి, కె.సత్యనారాయణ, ఎస్.దివ్యకిషోర్, జి.రవికిరణ్, ఆర్.రవిశంకర్, పి.కృపానంద్, ఐ.ఈశ్వరరావు, కె.రమేష్

జిల్లా పౌరసరఫరాల కార్పొరేషన్: శీల శ్రీను, డోకుల రవీంద్రుడు, బాతు రాము

వాణిజ్యపన్నుల శాఖ: పి.భాస్కరవల్లి, జి.అచ్చయ్య, ఆర్.శ్రీనివాసరావు, పి.బి.గణపతిరాజు, ఎస్.చిరంజీవులు, జి.మధుసూదనరావు,

జిల్లా సహకార శాఖ: వై.శంకరరావు, ఎం.ఎస్.ఎస్.ఎస్.శ్రీనివాసరావు

విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్‌జెండర్స్, అండ్ వయోవృద్ధుల సంక్షేమ శాఖ: ఎస్.ఈశ్వరరావు, జి.సుజాత

జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి శాఖ: ఎస్.జానకమ్మ, డి.సత్యనారాయణరావు, పి.ఎ.బి.పైడిరాజు, ఎం.వాసు, ఎ.మాధవరావు, లగుడు సన్యాసినాయుడు, పి.హేమలత

ఏపీ రాష్ట్ర విపత్తుల స్పందన, అగ్నిమాపక సేవల శాఖ: ఈ.రామసూర్యరావు, ఎస్.ఆదినారాయణ, కె.మురళీకృష్ణ, వి.రమేష్‌నాయుడు, ఏ.మస్కూర్, వై.నరసింగరావు, పి.శంకర్, ఎం.గౌరీశంకరరావు, పి.శంకరరావు, డి.బాలకృష్ణ, వై.ఉమామహేశ్వరరావు

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ: బి.రమేష్, ఎ.ఉమామహేశ్వరరావు జె.లక్ష్మీనాయుడు, కె.సులోచన, సి.హెచ్.వెంకటరమణ, ఆర్.రాంకీ, బి.అశోక్‌కుమార్, పి.తిరుమల, సి.హెచ్.ముత్యాలనాయుడు, ఎల్.శ్రావణికుమారి, డి.శ్రీనివాసరావు, కె.శ్రీనివాసరావు

జిల్లా సమాఖ్యలో: ఎస్.భుజంగరావు, ఎం.రవినగేష్‌కుమార్, చీపురుపల్లి పిల్లపేటగ్రామం ఎస్‌హెచ్‌సీ చంద్రమహలక్ష్మి, పూసపాటిరేగలోని కుమిలి గ్రామంలో దుర్గాలమ్మ గ్రామ సంఘం, గజపతినగరం మండల సమాఖ్య

జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ: ఆఫీస్ సబార్డినేట్ ఎన్.ప్రకాశ్‌రావు

జిల్లా ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ: బొబ్బిలి డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఎ.లావణ్య

జిల్లా నీటి యాజమాన్య సంస్థ : ఎస్.హరినాథ్, ఎం.విజయలక్ష్మి, ఎ.లక్ష్మీపతిరాజు, టి.విక్రమ్, ఆర్.సన్యాసిరావు, కె.కార్తీక్ కుమార్, ఉగ్గిన గురుమూర్తి, వి.నీలవేణి, బి.కృష్ణవేణి

జిల్లా విద్యాశాఖ : గొట్టాపు వాసు, అల్లు వెంకటరమణ, ఎం.బూసినాయుడు, ఆర్.భాస్కరరావు, ఎస్.ఎస్.రామానుజచార్యులు, జి.ఎస్.కాంతారావు, ఎ.జీ.ఎస్. సత్యనారాయణ, సి.హెచ్.ఉమామహేశ్వరరావు, ఎస్.గౌరీ శంకరరావు, ఐ.అప్పారావు, బి.రాజశేఖర్, కౌలూరి రాజేష్

జిల్లా సమగ్ర శిక్ష : పి.మాలతి, వి.ఆదినారాయణ

జిల్లా దేవాదాయ శాఖ: జి.శ్యామ్ ప్రసాద్, జి.శ్రీనివాస్.

జిల్లా మత్స్యశాఖ : కె.జనార్దన రావు, సీహెచ్ సంతోష్‌కుమార్

జిల్లా భూగర్భ జల, జలగణన శాఖ: ఎస్.జగదీశ్వరి, ఐ.మల్లేశ్వరి

జిల్లా గ్రామ, వార్డు సచివాలయ శాఖ: అశోక్‌కుమార్ గిన్ని, కంచర్ల వెంకటేష్, బెవర దిలీప్, బర్రి హేమంత్‌కుమార్, ముట్నూరు లావణ్య, కొటాన జయశ్రీ, వాడపల్లి జగన్నాథం, బూడి నరేష్, శనపతి చంద్రకళ, ఆనంద్ మార్క్ ఎలీజ్ మనోజ్ నిమ్మగడ్డ

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ: డాక్టర్ ఎ.ధరణి, డాక్టర్ ఎ.ఎల్.జి.శిరీష, డాక్టర్ బి.నరేంద్ర వైద్యాధికారి, పి.జానకమ్మ, ఎస్.నిర్మల, యు.ఉషారాణి, టి.శాంతి, ఎల్.ఈశ్వరమ్మ, వై.ఉదయకుమారి, జె.వి.ప్రసాదరావు, వి.వెంకటరమణ, డి.వెంకన్న, పొట్నూరు సునీత, వజ్జి మంగ, ఆర్.రామలక్ష్మి

జిల్లా వైద్య విధాన పరిషత్: డాక్టర్ మైత్రి, డాక్టర్ జె.ఆర్.రాజశేఖర్, డాక్టర్ కె.శాలిని, సౌదామిని, ఎస్.సాయికుమారి, డి.సరళ, ఎం.సుశీల, ఎస్.పద్మావతి, బి.జయమ్మ, బుడి జగదీష్, టి.అప్పలరాజు, సంతోష్

జిల్లా ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి: డాక్టర్ బి.సంతోష్‌కుమార్, డాక్టర్ మానస నక్కిన మెడిద ద్రాక్షాయిని, కర్రె జ్యోతి, వి.సురేంద్రసాయి, ఆదిబాబు, ఎడ్ల జగదాంబ

జిల్లా వైద్య విద్యాశాఖ, ప్రభుత్వ వైద్య కళాశాలలో: డాక్టర్ ఎ.వాసంతి, డాక్టర్ ఎస్.లక్ష్మీ సౌజన్య, డాక్టర్ ఎల్.శివకుమార్, కేవీవీఎస్ఎన్, కె.లక్ష్మీప్రసన్న

108–సేవలు, వైద్య, ఆరోగ్యశాఖ: చొక్కాపు వెంకటరమణ, పతివాడ వెంకటరమణ, మీసాల ఈశ్వరరావు, తేనేల రామకృష్ణ, నల్లపరాజు శ్రీను, సాయి షణ్ముఖ్ అవనాపు, కన్నబాబు వర్రీ, ముమ్ములూరి కృష్ణ, మజ్జి వాసు, ముదుండి బద్రీనాథ్

ఉద్యానశాఖ: జి.దీప్తి, ఎం.రుక్మిణి, కొల్లి మనోజ్, జి.వరలక్ష్మి

ఏపీ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ : పి.అప్పయ్య, టి.కనకయ్య ఎస్.ఎస్.సంతోష్‌కుమార్, జి.రాంబాబు, పి.గాయత్రి

జిల్లా పరిశ్రమల కేంద్రంలో: జూనియర్ అసిస్టెంట్ ఎస్.శిరీష్

జిల్లా కార్మికశాఖ : పి.లక్ష్మి, వి.అనూష

జిల్లా లీడ్‌బ్యాంకు: ఎం.సురేష్‌బాబు, కడలి శ్రీనివాస్, బెవర రామ్మోహనరావు, ఎన్.శైలేంద్రసామల్, సురవ్ విషాల్, కిలారి శ్రీను, పైడి హేమ సుందరరావు, హరీష్ బ్రహ్మనాయుడు మరిపి, బి.శ్రీనివాసరావు, ఉప్పలరామప్రసాద్, ఎస్.నదారి తిరుక్కోవల్లూరి, వెంకట శ్రీనివాసరావు, బి.ఎస్.ఎస్.ప్రసాద్, పి.ఎస్.వి.జె.రాజు, ఆకుల బలరామ కృష్ణ, బొడ్డేపల్లి సత్యనారాయణ

విజయనగరం నగరపాలక సంస్థ: టి.లూథర్ పాల్, ఐ.వి.రమణమూర్తి, డాక్టర్ కె.సాంబమూర్తి, ఎం.శ్రీనివాసరావు, ఎల్.సూరినాయుడు సి.హెచ్.స్రవంతి, బి.వినోద్‌కుమార్, ఐ.రమేష్‌రాజు, ఎన్.తేజ, ఎస్.చంద్రశేఖర్, లండ సందీప్, దశమంతుల పాండురంగ

నెల్లిమర నగర పంచాయతీ పురపాలక సంఘం: పి.బలరాం, చందక గోవిందరావు, నల్లపల్లి ఉమామహేశ్వరరావు

రాజాం పురపాలక సంఘం: పడాల చంద్రరావు, టిక్కలి ఈశ్వరమ్మ, పొన్నాడ వెంకట్‌రామ్‌రాజు

బొబ్బిలి పురపాలక సంఘం: సురుపల్లి లుర్దు మేరి, ఎం.బండయ్య, జె.వెంకటి

జిల్లా మున్సిపల్ ఏరియా పేదరిక నిర్మూలన మిషన్: ఎం.లలిత, జె.పార్వతి, సి.హెచ్.దాలినాయుడు, టి.అదిలక్ష్మి, టి.దుర్గాప్రసాద్, డి.అప్పారావు

జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ: జూనియర్ సహాయకులు రామవరపు శిరీష నాయుడు

జాతీయ సమాచార విజ్ఞాన కేంద్రం: జి.ఎ.పోలినాయుడు, బూరి బాలకృష్ణ

విజయనగరం జిల్లా పరిషత్: కె.రామకృష్ణరాజు, శేషుబాబు, ఎస్.అప్పలనాయుడు, ఎస్.రామకృష్ణ, ఎం.రత్నం, కె.సురేష్‌కుమార్, గవర మధుసూదనరావు, పి.శివాజీ, జి.వెంకటరమణ, కె.చిన్నారావు, బి.వనిత, ఆర్.నాగేశ్వర్, జి.చిన్నారి, జి.శ్రీనివాసరావు, ఎ.శైలజ, ఈఆర్‌జేవీఎస్ కోటేశ్వరరావు, ఎం.వెంకటరమణ, వై.సతీష్‌కుమార్

జిల్లా పంచాయతీ శాఖ: ఎం.శ్రీదేవి, ఎ.భాస్కరరావు, ఐ.సురేష్, జి.సంతోష్‌కుమార్, సీహెచ్ ఏఎస్.ప్రసాద్, ఎస్.విజయలక్ష్మి, బి.గణేష్, ఎస్.సురేష్‌కుమార్, ఎం.వి.ఆర్.ఎల్.ఎస్.ప్రసాద్, ఎ.సత్యవతి, కె.కృష్ణ, ఆర్. అప్పయ్య, వి.అప్పారావు

జిల్లా పంచాయతీరాజ్ విభాగం/ పీఆర్ సర్కిల్ కార్యాలయం: ఎస్.శారద, సి.హెచ్.వి.అప్పారావు, షేక్ పీర్ అహమ్మద్, జి.సతీష్, కె.సునీల్ కుమార్, సి.హెచ్.వి.స్వామినాయుడు, చెక్క శ్రీ అనూష, బి.సాయి ఐశ్వర్య, నెట్టి స్వాతి, పి.చంద్రశేఖర్‌రావు, సి.హెచ్.ఆమని, సి.హెచ్.నేతాజీ

జిల్లా ప్రణాళిక శాఖ: బి.సతీష్‌కుమార్, ఎల్.వి.రామచంద్రరావు, జి.శంకరరావు, ఎస్.జగన్నాథం నాయుడు, ఎస్.రామకృష్ణరాజు, యు.సంతోష్‌కుమార్

జిల్లా పోలీస్‌శాఖ: యూనివర్స్, ఎస్.శ్రీనివాస్, టి.శ్రీనివాసరావు వి.నారాయణమూర్తి, బి.లక్ష్మణరావు, జి.రామకృష్ణ, కె.సతీష్‌కుమార్, ఏవీ లీలారావు, ఆర్.వి.ఆర్.కె.చౌదరి, ఆర్.రమేష్ కుమార్, సి.హెచ్.గంగరాజు, జె.లోకేష్‌కుమార్, వై.రవికిరణ్, కె.వరప్రసాద్, బి.మురళీమోహనరావు, ఎస్.రవి, ఎ.మౌనిక, కె.హేమంత్‌కుమార్, ఎస్.వాసుదేవరావు, సి.హెచ్.ఆరి, కె.ఎస్.ఎన్.రాజు. పి.రాంబాబు, బి.వి.రమణమ్మ, సి.హెచ్.చిన్నంనాయుడు, ఎల్.వి.ఎస్.సురేష్, డి.శంకరరావు, ఎండీ ఇమ్రాన్‌ఖాన్, ఆర్.కృష్ణప్రసాద్, ఎన్.శ్రీనివాసరావు, కె.నాగేశ్వరరావు, ఎస్.శ్రీనివాసరావు, ఎ.రమణారావు, ఎస్.మోహనరావు, జె.జయకృష్ణ, షేక్ మూస, ఎం.వి.రమణ, ఎస్.నవీన్‌కుమార్, కె.సూరపునాయుడు, జి.సూరపనాయుడు, ఎస్.కిరణ్‌కుమార్, ఎస్.కె.అబ్దుల్, ఎస్.శ్రీహరి, కె.శ్రీనివాస్, బి.విశ్వేశ్వరరావు, ఆర్.వెంకట అప్పలనాయుడు, కె.అప్పన్న, కె.శ్రీను, జామి నాగరాజు, ఎం.వై.సాయి పవన్‌కుమార్, ఆర్.నారాయణరావు, ఎల్.సత్యనారాయణ, సి.హెచ్.అజిత రాగిణి, కె.లక్ష్మి, పి.అరుణ, జి.వెంకటేశ్వరరావు, కె.రాంబాబు, ఎ.అవతారం, పి.సూరిబాబు, బి.వాసుదేవరావు, ఎం.కోటేశ్వరరావు, పి.అప్పారావు, జి.రమేష్, బి.సంతోస్‌కుమార్, బి.అప్పలరాజు, పి.నరసింహారావు, ఎస్.కె.షాజన్, ఆర్.వెంకటరావు, ఆర్.అనిత మార్గరెట్, జి.పద్మ, చౌదరి ఆశాలత, ఎస్.సత్యనారాయణ, పి.పైడిరాజు, పి.షణ్ముఖబాబు, జి.రాము, ఎం.నరసింహులు, డి.రాము,

జిల్లా పోలీసు శిక్షణ కళాశాల: కె.సత్యనారాయణరావు, కె.వెంకటేశ్వరరావు, కె.వి.రమణ, కె.వి.రమేష్, కె.శంకరరావు, వి.సతీష్, జి.గంగాధరరావు, బి.దివాకర్, ఎం.రాములమ్మ, ఆర్.గురువులు.

5వ బెటాలియన్‌లో : ఎస్.బాపూజీ, ఎస్.రాజు, డి.వి.ఎం.ఎం.సుమేష్‌కుమార్, ఎస్.రఘు, పి.ప్రసాదరావు, పి.ఎస్.ఎస్.మనోహర్, డి.శ్రీనివాసరావు, పి.రమణ, పి.శ్రీనివాసరావు, జి.గణపతి, డి.రమణమూర్తి, ఎం.రాంబాబు, ఎల్.బాలకృష్ణ, కె.వేణుగోపాలరావు, వై.శ్రీరాములు, పి.తేజేశ్వరరావు, ఎన్.చిన్నంనాయుడు, డి.రవి, బి.దాలినాయుడు, పి.సురేష్, ఆర్.శ్యామలరావు, సి.హెచ్.వినోద్‌కుమార్, జి.రాజారావు, డి.కొండలరావు, కె.దాలయ్య, పి.గణేష్, వి.రోహిణి, ఎం.వెంకటరమణ, ఎం.వెంకటరావు, బి.సత్యనారాయణ

ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్: టి.సురేష్‌కుమార్, ఎన్.రమ్యశ్రీ, ఎస్.వి.రామారావు, కుమరావు శ్రీనివాసరావు, ఐ.అరుణ్‌కుమార్, బి.గంగాధరుడు, జె.సుధాకర్, బి.రాము

జిల్లా కలెక్టరేట్‌లోని రెవెన్యూశాఖ: కె.శ్రీకాంత, జి.సూర్యలక్ష్మి, యు.సుధ, పి.రాము, పి.వి.సోమశేఖర్, వి.సుధారాణి, షహేల మొహమ్మద్, ఆర్.ఉషారాణి, జి.భవాని, పి.కాంత, ఎం.నరేష్, జి.కృష్ణ, కె.సన్యాసిరావు, ఎస్.శ్రీనివాసరావు, బి.అప్పలరాజు, ఎ.వెంకటసూరి

విజయనగరం రెవెన్యూ డివిజన్‌శాఖ: ఎన్.కూర్మనాథరావు, ఎం.అరుణకుమారి, డి.రాజేశ్వరరావు, కె.స్వర్ణకుమార్, టి.రమేష్, ఎం.సత్యనారాయణ, పి.వి.మాధురి, వి.ప్రసాద్, షేక్ ఇమ్రాన్, పి.సత్తిబాబు, కె.కిషోర్‌కుమార్, ఎం.డి.ఖలీద్‌బాబు, బి.వినోద్, జి.స్రవంతి, కంచెర్ల డానియల్‌రాజు, ఐ.రమేష్, వి.వి.ఎస్.రాజు, బి.అశ్విని, ఒమ్మి శ్యామ్‌కుమార్, అమరపల్లి శ్రీను, బి.ఎర్నాయుడు, బి.ఆది, బి.హరిప్రియ, జి.దర్శిని, సి.హెచ్.గాయత్రి, టి.సూర్యనారాయణ, రియాజ్‌ఖాన్, బి.నారాయణరావు, కె.హరికిరణ్, ఆర్.లోకేష్, పి.నవీన్‌కుమార్

బొబ్బిలి రెవెన్యూ శాఖ: పి.శశికళ, కె.కల్యాణ చక్రవర్తి, టి.గౌరీశంకర్, జి.హేమంత్‌కుమార్, బి.రత్నకుమార్, టి.కె.వి.ఎస్ సుబ్బారావు, ఆర్ కళ్యాణి, జి.హారిక, షేక్ అలియ, విజయలక్ష్మి, కె.అనిల్‌కుమార్, జి.సింహాచలం, జి. గంగమ్మ, ఎం.పవన్ కుమార్,

చీపురుపల్లి రెవెన్యూ డివిజన్: పి.ఆదిలక్ష్మి, ఎన్ చిన్నారావు, మంగం రాజశేఖర్, వి.నారాయణమ్మ, సనపతి హైమావతి, గట్టు జయబాబు, మరువాడ శివకృష్ణ, లోచర్ల సుబ్బలక్ష్మి, ముంజేటి భాస్కర్, అబోతుల లకుష్మునాయుడు, రేగిడి సందీప్, పేకాపు జగదీష్, ఎస్.భారతి, జి.హరికృష్ణ, కొండపర్తి వరలక్ష్మి, పిసిని.రామారావు, అలజంగి కుమార్, వి.బాల

భూసేకరణ యూనిట్–2, చీపురుపల్లి: బలిజేపల్లి రవికుమార్, గొడ్డు శివకేశవ్

భూసేకరణ యూనిట్–3,పార్వతీపురం: కె.భాగ్యరాజు, బి.రవికుమార్

రహదారులు/భవనాల శాఖ: కె.సత్యఫణీశ్వర్, పి.నందకుమార్, బి.వి.జోగారావు

గ్రామీణ నీటి సరఫరా, విజయనగరం: ఎస్.కవి, ఇ.బి.వి. సునీల్‌కుమార్, జి.శ్రీచరణ్, సిహెచ్ గోవింద, డి.వి.ఎస్.ఎస్.కె. సాయి కుమార్

జిల్లా షెడ్యూల్డ్ కులాలు, సేవా సహకార సంస్థ: టి.అప్పారావు , పెలుమాల నూకరాజు, దేవరాపల్లి సీతయ్య

సెట్విజ్, విజయనగరం: పి.రమణమూర్తి, కె.నారాయణరావు

నైపుణ్యాల అభివృద్ధి: పి.ప్రియాంక, కె.ధనలక్ష్మి,

సాంఘిక సంక్షేమం: పి.జనార్దన రాజు, పి.బాబూజీ కుమార్,కె.గౌరీలక్ష్మి, కె. విజయనిర్మల, డి.గురుమూర్తి

స్టాంపులు/రిజిస్ట్రేషన్ శాఖ: టి.రమేష్, ఆర్. ఉమాకళ్యాణి, ఎస్.బంగారురాజు

జిల్లా జైళ్ల శాఖ: బి.సంపత్‌కుమార్ రెడ్డి, టివిఎస్ తరుణ్‌కుమార్, జె.నరసింహమూర్తి,కె.శంకర్‌రావు

ఉపరవాణా కమిషనర్ కార్యాలయం, విజయనగరం: ఎం.మురళీకృష్ణ, పి.శివరామ్ గోపాల్, జి.కోటేశ్వరరావు, యు.వీరభద్రరావు

జిల్లా ఖజానా కార్యాలయం: పి.నరేష్‌కుమార్ ఎస్ఎంవీకే ప్రసాద్,ఎల్.వి.రాజేష్ పట్నాయక్ డి.సురేష్‌కుమార్, టి.సూర్యకుమారి

జిల్లా గిరిజన సంక్షేమం: జె.అనూష, టి.అనూరాధ, బి.జ్యోతికుమారి ఇ, వి.రామచంద్రుడు, జి.లక్ష్మి

విజిలెన్సు ఎన్‌ఫోర్స్‌మెంట్: ఎస్.అశోక్ చక్రవర్తి, జె.గణేష్‌కుమార్

జిల్లా మహిళా అభివృద్ధి, శిశుసంక్షేమం: కె.విజయకుమారి, కె.రాము, ఎస్ సత్యవతి,కె.పద్మావతి, చుక్క తులసి,చల్ల లక్ష్మి,వై.రాజు, చింతాడ నాగమణి, జి.సన్యాసమ్మ, బి. ఆదిలక్ష్మి. వి.వసంతకుమారి, గురజాపు రజని దుర్గ, పతివాడ గౌరీ, జివ్వాది లత, తనకల కళావతమ్మ, కాళ్ల నారాయణమ్మ,

వైద్యసేవలు: డాక్టర్. కె.తిరుమలప్రసాద్

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ: కె.ఆర్.డి.ప్రసాదరావు

సామాజిక సేవలు: రాపర్తి జగదీష్‌బాబు

జిల్లా పౌరవేదిక: దవడద మీనా, బి.గోపాలరావు.

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
₹140	₹250	₹260



రాష్ట్రస్థాయిలో ఉత్తమ సబ్‌స్టేషన్ గర్భాం



ఏపీ ట్రాన్స్‌కో చైర్మన్, ఎం.డి చక్రధర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న ఈఈ మారుతి ప్రసాద్

మెరకముడిదాం: వినియోగదారులకు విద్యుత్‌సరఫరాలో సేవలు అందించడంలో గర్భాం విద్యుత్‌సబ్‌స్టేషన్ ఉత్తమసబ్‌స్టేషన్‌గా ఎంపికైంది. దీనికిగాను విజయవాడలో ఏపీ ట్రాన్స్‌కో చైర్మన్, ఎం.డి చక్రధర్ చేతుల మీదుగా ఏపీ ట్రాన్స్‌కో ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ మారుతిప్రసాద్ అవార్డును, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భాం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో పనిచేస్తున్న సిబ్బంది నిరంతరం అలుపెరుగని సేవలను అందించడం వల్ల ఈ రోజు రాష్ట్రస్థాయిలో సబ్‌స్టేషన్‌కు అవార్డు దక్కిందన్నారు.

రెండు పశువుల లారీల సీజ్

గజపతినగరం: మండలంలోని మరుపల్లి గ్రామం సమీపంలో జాతీయ రహదారి గుండా అక్రమంగా రెండు లారీలతో తరలిస్తున్న 19పశువులను శనివారం రాత్రి పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు. ఈ మేరకు కేసును నమోదు చేసినట్లు ఎస్సై కె.లక్ష్మణరావు ఆదివారం తెలిపారు.

గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



గుర్ల: పంచాది శివ (ఫైల్)

గుర్ల: భార్య పుట్టింటికి వెళ్లిపోయిందనే బాధను తట్టుకోలేక మనస్తాపానికి లోనైన వ్యక్తి గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గుర్ల మండలంలోని కెల్లలో జరిగిన ఈ సంఘటన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన పంచాది శివ (31) మద్యానికి బానిసకావడంతో రెండు నెలల క్రితం భార్య వెంకటలక్ష్మి తన పుట్టింటికి వెళ్లిపోయింది. భార్య పుట్టింటికి వెళ్లిపోవడంతో పాటు అప్పుల బాధలు ఎక్కువవడంతో మనస్తాపం చెందిన శివ గడిచిన ఆదివారం గడ్డి మందు తాగేశాడు. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే విజయనగరంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మృతునికి కుమార్తె తేజ, కుమారుడు శరత్ ఉన్నారు. ఎస్సై నారాయణ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉరి వేసుకుని మరో వ్యక్తి..



సంతకవిటి: గెంబలి తవిటిరాజు

సంతకవిటి: మండలంలోని బొద్దూరు గ్రామానికి చెందిన గెంబలి తవిటిరాజు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ఆర్.గోపాలరావు తెలిపారు. తవిటిరాజు గ్రామంలో వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతనికి వ్యాపారంలో నష్టం వాటిల్లడంతో అప్పుల వారు ఇంటికి వచ్చి అడుగుతూ ఉండడంతో గురువారం మధ్యాహ్నం ఇంటిలో ఉరివేసుకోగా కుటుంబసభ్యులు గమనించి వెంటనే రాజాంలోని ఓ ఆస్పత్రికి, అక్కడి నుంచి శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. భార్య కల్యాణి ఆదివారం ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అందించినట్లు చెప్పారు.

మన్యంలో మరో చిన్నారి మృతి

● వైద్యం పూజ్యమైందంటున్న గిరిజనం



మృతి చెందిన చిన్నారి జన్ని విజయ్

శృంగవరపుకోట: మన్యంలో మృత్యుఘోష ఆగడం లేదు. వైద్య సిబ్బంది నిర్లక్ష్యమో, గిరిజనం శాపమో కానీ చిన్నారులు ప్రాణాలు చిగురుటాకుల్లా వణుకుతున్నాయి. ఆదివారం మండలంలోని గిరిశిఖర గ్రామంలో మరో చిన్నారి తనువు చాలించాడు. ఈ ఘటనకు సంబంధించి మృతుని తల్లిదండ్రులు చిన్నాలమ్మ, దేవా, ఏపీ గిరిజన సంఘ నాయకులు తెలియజేసిన వివరాలిలా ఉన్నాయి. మండలంలో దారపర్తి పంచాయతీ చిలకపాడు గ్రామానికి చెందిన ఏడాది వయస్సున్న బాలుడు జన్ని విజయ్‌కు ఇటీవల టీకా వేయించారు. తర్వాత బాలుడికి జ్వరం రావడంతో కొండ కింద ఎస్.కోట పట్టణంలోని ప్రభుత్వాస్పత్రికి తీసుకొచ్చి వైద్యం చేయించారు. వైద్యులు విజయనగరం ఘోషాఆస్పత్రికి వెళ్లాలని సూచించడంతో తీసుకెళ్లి వైద్యం చేయించారు. శనివారం సాయంత్రం వైద్యులు డిశ్చార్జ్ చేయడంతో గ్రామానికి తీసుకొచ్చారు. కాగా ఆదివారం సాయంత్రం 5.30గంటల సమయంలో చిన్నారి విజయ్ మరణించాడు. దీంతో ఒక్కసారిగా గ్రామంలో విషాదం అలుముకుంది. వైద్యసిబ్బంది గ్రామాల్లోకి రాకపోవడం వల్లనే తమకు ఈ పరిస్థితి వస్తోందని గిరిజనులు చెబుతున్నారు.